

# భూమి గుండ్రంగానే వుంది

ఆవేటి నాగమణి

“డాక్టర్ గారూ! రాజీవ్ ...రాజీవ్ గురించి మీరు ఏం చెప్పలేదు.”

సుధ ప్రశ్నకు నేను వెంటనే సమాధానం చెప్పలేదు.

“రాజీవ్‌కు మరేం ఫర్వాలేదు కదూ డాక్టర్!” ఎంతో ఆత్రుతగా, మరెంతో ఆశగా అడిగింది సుధ. సుధ ఆశను, ఆత్రుతను అర్థంచేసుకోగలిగిన నేను, సుధకు నిజం చెప్పలేక, మౌనం వహించాను.

సుధ నన్ను మరేం ప్రశ్నించలేక చాలాసేపు ఆలోచిస్తూ కూర్చుండి పోయింది. సుధ ఏమాలోచిస్తోందో, ఎవరి గురించి ఆలోచిస్తుందో నాకు తెలుసు. అందుకే సుధను ఏమీ అనలేక చూస్తూ వుండిపోయాను.

“మధు వచ్చేవేళ అయింది డాక్టర్! నేను వెడతాను” అంటూ లేచింది సుధ.

"ఆఁ...అవును. మధు వచ్చే వేళ అయింది. నువ్వు వెళ్ళడమే మంచిది. ఇక్కడ నువ్వుండడం, అసలు ఇక్కడికి రావడంకూడా అంత బావుండదు." అన్నాను నేను.

సుధ నా మాటలు వింటూనే నా మొహంలోకి చూస్తూ, "కాని... డాక్టర్ నేను... రాజీవ్ ను"

"వంచన...ఆత్మవంచన అంటె రాజీవ్ కు అసహ్యం. ప్లీజ్ వెళ్ళు సుధా! తిరిగి రాకు. నువ్వు రాకుండా, రాజీవ్ నీ మాటలు వినకుండావుంటె బహుశా కొన్ని రోజులైనా నేను రాజీవ్ జీవితకాలాన్ని పెంచగలనేమో!

"డాక్టర్ గారూ!" వణికే కంఠంతో పిలిచింది.

"అవును. నేను నిజమే చెబుతున్నాను." అన్నాను సుధ మొహంలోకి చూస్తూ.

"నేనంటె రాజీవ్ కు అంత అసహ్యం...."

"ఛ...నువ్వంటె రాజీవ్ కు జాలివుంది కాని...నీ మాటల్లో కనిపించె వంచన అంటెఅసహ్యం. భరించలేడు." అన్నాను మరో ప్రక్కకు చూపు మరల్చుకుంటూ.

"నేనంటె మీకు జాలిలేదు."

"లేదు. నువ్వంటె నాకు అసహ్యం. వెళ్ళిపో సుధా! ఇంకోక్షణం ఇక్కడ ఉంటే నేనే ఈ గదిలోనుండి వెళ్ళి పోతాను." నా మాటలకు సుధ తల వాల్చుకొని మెల్లగా అడుగులు వేస్తూ వెళ్ళిపోయింది.

* * *

"హలో డాక్టర్!" రాజీవ్ చిరునవ్వుతో పలుకరించాడు.

నేను చిరునవ్వుతో పలుకరించాను.

"ఏమంటోందిరామచిలుక?" నవ్వుతూ అడిగాడు.

"ఇప్పుడిప్పుడే పంజరాన్ని విడిచి పెట్టనంటోంది రాజీవ్!" అంటూ టెంపరేచర్ చూసి, తల పంకిస్తున్న నావంక చూస్తూ. "మిమ్మల్ని ఒక్క ప్రశ్న అడగనా?" అన్నాడు.

"పాత డైలాగే" అంటూ నవ్వి, స్టూల్ లాక్కొని కూర్చున్నాను.

"ఇప్పుడు మీకు మరేం పనిలేదు కదూ!"

"ఈ ప్రశ్నే నా అడగాలనుకున్నది."

"కాదు. నాంది మాత్రమే."

"ఊఁ... సరే!"

"నిజంగా నేను బ్రతుకుతానంటారా!"

"అక్షరాలా! నిజం."

"ఏమిటీ?"


"ఒహ్...మీరు బ్రతుకుతారన్న నా విశ్వాసం. నా నమ్మకం."

"మీమీద మీకు చాలా నమ్మకం కదూ డాక్టర్."

"మీకుమాత్రం మీమీదే నమ్మకం లేదు. అందుకే నా మాటలు నమ్మడం లేదు."

"లేదు డాక్టర్! ప్రతి డాక్టర్ పేషంటును బ్రతికించాలనుకుంటాడు. అది అతని వృత్తిధర్మం. ఓ విధంగా ఆశ. కాని... బ్రతికిస్తాను అని నిశ్చయంగా అనుకోవడం...."

"అతనిమీద అతనికుంటే నమ్మకం."



"కాని...అతని ప్రయత్నాలను మిం
ంది..."

"ఇప్పుడావిషయం ఎందుకు రాజీవ్!"

"మాట తప్పించేయకండి డాక్టర్."

"మాట తప్పించడంకాదు రాజీవ్! న్నావిషయం ఆలోచించవద్దంటాను. సలు మరిచిపోవడం మంచిది."

"నా అన్వేషణ పూర్తికానిదే ఎలా రిచిపోతాను డాక్టర్!"

"మృత్యువు ఏమంత అన్వేషించ గ్గదికాదు రాజీవ్! మనిషి దానిగురించి ంతగా బాధపడి ఆరాటపడవల్సిన అవ రం అంతగా ఉండదు."

"నా అన్వేషణ అందుకుకాదు డాక్టర్! మరో లోకం, మరో ప్రపంచం రించే నా అన్వేషణ. దానికి ఒక్క ృత్యువే శరణ్యం కాబట్టి."

"రాజీవ్! ఆశించిందేదో ఇక్కడ ందలేదని, మరెక్కడో అందుతుందని నుకోవడం అమాయకత్వం.అవివేకం."

"కావొచ్చు. కాని ఆశించడంలా తప్పులేదు కదూ డాక్టర్!.'

"అయితే మిమ్మల్ని బ్రతికించాల ప్రయత్నిస్తూ ఆశించడంలో నా తప్పు లేదుకదూ!"

నా మాటలకు రాజీవ్ అందంగ నవ్వాడు.

"నేను మృత్యువును ఆహ్వానిస న్నాను. మీరు మృత్యువునుండి నన్ను తప్పించాలని చూస్తున్నారు. ఇద్దరిలో గెలుపెవరిదో...మీకు తెలీదు డాక్టర్!'

"కాలం నిర్ణయిస్తుంది రాజీవ్!' అంటూ లేచి నిలబడ్డాను.

"నేనిలా మాట్లాడడం మీకు బావుం డదు కదూ డాక్టర్! బహుశా నేన మిమ్మల్ని విసిగిస్తున్నాను కదూ!"

"నో...అదేంలేదు. రెస్టు తీసుకో రాజీవ్!" అంటూ బయటికి వచ్చేసాను

రాజీవ్ నన్ను విసిగించడంలేదు. కాని రాజీవ్ మాటలు నన్ను బాధపెడతాయి

...కు తెలీకుండానే నా కళ్ళలో నీళ్ళు ...ండుకుంటాయి. గుండె నెవరో గట్టిగా ...ండేసినంత బాధ కలుగుతుంది. గాలికి ...పరెపలాడే, తడి ఆరిన గుడ్డలా అయిపో...ంది మనసంతా.

రాజీవ్ నాకేమీ కాడు. చాలారోజుల క్రితం ఓ వర్షపు రాత్రి ఇద్దరం ఒకే కంపార్టుమెంటులో కూర్చుని రైలు ప్రయాణం చేశాం. రాజీవ్‌తో నేను మాట్లాడింది రెండుగంటల కాలమే. ఆ రెండుగంటల కాలంలో కూడా మా మధ్య అతిస్వల్పంగా జరిగింది సంభాషణ. అయినా నా స్మృతిపథంలో, నా జ్ఞాపకాల్లో శాశ్వతంగా నిలిచిపోయాడు రాజీవ్! ఆనాటి పరిచయం, ఓ ఆత్మీయతను, స్నేహాన్ని పెంచింది. రైలు గమ్యం చేర్చి, నన్ను రాజీవ్‌ను విడదీసినా నేను రాజీవ్‌ను మర్చిపోలేకపోయాను.

ఆరోజు___

భోరున కురుస్తున్న వర్షాన్ని లెక్కచేయకుండా చిక్కటి చీకటిని చీల్చుకుంటూ పరుగు పెడుతున్న రైల్లో, ఫస్టు క్లాసు కంపార్టుమెంటులో ఈదురుగాలికి కిటికీలోనుండి పడుతున్న జల్లు ఒంటిని తడిపేస్తుందన్న విషయాన్ని విస్మరించి ఆ చీకట్లో దేనికోసమో వెతుక్కుంటున్నట్టుగా చూస్తున్న రాజీవ్‌ను చూస్తుంటె ఆశ్చర్యపోయాను. అర్థం చేసుకోలేక, బిత్తరపోయాను.

చదువుతున్న పత్రిక మూసి, తల వెనక్కి వాల్చి, కళ్ళు మూసుకున్నాను నిశ్చలతగా, నిర్వికారంగా కూర్చుని తదేకంగా చీకట్లోకి చూస్తున్న రాజీవ్ మొహం గుర్తుకువచ్చి నా ఆలోచనలు అతనిచుట్టూ తిరగసాగాయి.

ఆ చీకట్లో అతనికేం కన్పిస్తోంది. ఆ వర్షపు జల్లు అతణ్ణి కదిలించలేకపోతుందేం? ఇంతకీ అతనేం ఆలోచిస్తున్నాడూ? అతడి వాలకం చూస్తుంటే...ఏవో ఆలోచనలు అర్థంలేనివి, అవసరంలేనివి, అయినా నేను ఆలోచించడం మానలేదు. వర్షం తగ్గుముఖం పట్టింది.

నేను మగతగా నిద్రలోకి జారిపోతున్నాను. మత్తులాంటిదేదో కళ్ళమీదికి వస్తోంది. ఎక్కడినుండో అతిమధురంగా సైగల్ పాట విన్పిస్తోంది. రాను రాను ఆ శబ్దం చాలా దగ్గరలోనుండి అని గ్రహించిన నేను కళ్ళు తెరిచి చూసాను.

“అబ్ దిల్ హీ టూట్ గయా! హమ్ జీకే క్యా కరేంగే.”

నిద్రలో జోగుతున్న కంపార్టుమెంటు.

బయట సన్నటి వర్షపు తుంపర.

కిటికీ ప్రక్కన అతను-రాజీవ్.

కళ్ళుమూసుకుని మెల్లగా పాడుతున్నాడతను. కాసేపటికి పాట ఆగిపోయింది. అతని చేయి యాంత్రికంగా జేబులోకి వెళ్ళి మౌత్ ఆర్గన్ బయటకు తీసింది. అది పెదవుల కానించుకొని, మళ్ళీ మరేదో పాట అతిమధురంగా శ్రావ్యంగా వాయిస్తున్నాడు. అతడు కళ్ళు తెరిచి చీకట్లోకి చూస్తున్నాడు. అతని మనసులోని ఆవేదన పాటలలో దాచాలనుకుంటున్నా, కన్నీళ్ళు అతడి తెల్లటిబుగ్గలను తడిపేస్తున్న సంగతి అతను గమనించడంలేదు. నేను విస్తుపోయాను. అతడు పాతికేళ్ళ యువకుడు. అలా బాధపడ్డం...హృదయం కరిగేలా ఏడు

స్తుంటే ఆ నిజం నా గుండెను కలచి వేయసాగింది

రాజీవ్‌తో మాట్లాడాలనుకున్నాను

"అచ్చం సైగల్ పాడుతున్నాడని పించింది" అన్న నా మాటలకు నవ్వి

"నాకు చిన్నప్పటినుండి ఈ పాట అంటే చాలా ఇష్టం ఈపాటే చివరికి నాకు మిగిలింది నా జీవితగీతంగా మిగిలి పోయింది" అంటూ నవ్వాడు

రాజీవ్ మీద జాలివేసింది

దగాపడ్డ మనిషి అనుకున్నాను

కాని నాకు ఆశ్చర్యం మాత్రం తగ్గ లేదు నేను ఇంకా తెలుసుకోవాలనే లోగానే, పుణ్యకాలం కాస్తా అయి పోయింది నా గమ్యం వచ్చింది నేను దిగిపోయాను చిరునవ్వుతో, కదులుతున్న రైలు కటికీలోనుండి చేయూపాడు రాజీవ్

తిరిగి మూడు సంవత్సరాల తరువాత—

దారిద్ర్యం క్షణక్షణానికి సామా న్యుణ్ణి పీల్చి, కదిలే శవంగా మార్చినట్టు రోజురోజుకు ఆయువు తగ్గిస్తూ కొద్ది కొద్దిగా ప్రాణాన్ని పీలుస్తున్న క్యాన్స ర్‌ను వెంటబెట్టుకుని నర్సింగ్ హోమ్‌లో చేరిన రాజీవ్‌ను మాసిన నేను నిర్ఘాంత పోయాను

'సుధ చాలా అందంగా ఉంటుంది డాక్టర్! మీకంటె కూడా" అంటూ నావంక చూసి నవ్వాడు రాజీవ్!

"ఊఁ తరువాత"

"అందమైన సుధను ఆరాధించాను నా స్వంతం చేసుకోవాలనుకున్నాను అమ్మతో, నాన్నతో పోట్లాడాను ఫలి తంగా వాళ్ళకు దూరమయ్యాను ఓ వదలి వచ్చేసాను కాని"

"సుధ నిన్ను కాదందా?"

"లేదు డాక్టర్! సుధ చాలా అం యకురాలు తనకంటె అందమైన కల కన్న సుధ నాకు తను తప్ప ము లేదని తెలిసేసరికి పిచ్చిపిల్ల మధు పెళ్ళి చేసుకుంది,"

"వాట్టి స్వార్థపరురాలు" మాటలు పూర్తి కాకముందె రాజీ మధ్యలో ఆపేసాడు


"సుధ అంటె జాలి డాక్టర్‌గారు మీరు సుధను చూశ్చేదు నిజంగా ఎం అందంగా దేవతలంత అందం వుంటుంది చాలా మంచి అమ్మాయి ఇంకా నన్ను ప్రేమిస్తూనే వుంది అన్నాడు

"వంచన ఆత్మవంచనను సమర్థిం కూడదు రాజీవ్!"

"అవును డాక్టర్! సుధ నన్ను ప్రేమిస్తూనే వుంది మధును పెళ్ళి చేసు కున్నా, నన్ను మర్చిపోలేదు అం వంచనే అయినా నేను అసహ్యించుకో లేను ఎందుకంటె నేను సుధను ప్రేమిం చాను ఇంకా ప్రేమిస్తున్నాను నేన బ్రతికివుంటె సుధ సుఖపడదు డాక్టర్!'

'అంతేకాదు డాక్టర్! సుధ మధున పెళ్ళి చేసుకోవడమే మంచిదైంది నా వంటి క్యాన్సర్ రోగిని పెళ్ళిచేసుకొని ఏం సుఖపడేది? కొన్ని రోజులకే నుదుటి కుంకుమకు దూరం అయ్యేది, నేను చచ్చి పోతే"

"ఓహ్! రాజీవ్! నువ్వలా ఏ మాట మాట్లాడినా చివరకి"




“భూమి గుండ్రంగా వుంది డాక్టర్ రూ!” అంటూ నవ్వేసే రాజీవ్ మీద నసంతా జాలితో నిండిపోయేది

సుధను చూశాక, రాజీవ్ ఎంత మాయకంగా ఆమెనింకా నమ్ము న్నాడో అర్థం అయిన నాకు, తోటి డదన్న సానుభూతి, జాలి లేకుండా ధను అసహ్యించుకున్నాను

రంగరంగుల కలలుకని, ఆ కలలను నిజం సుకోవడానికి, ప్రేమించిన వాణ్ణి, ఒక రాధకుణ్ణి వదలి, వంచించి, మరొకరితో, న రంగుల కలలను నిజంచేసే మరో క్తితో జీవితం పంచుకున్న సుధను, నేను క్షమించలేకపోయాను అందుకే నా నర్సింగ్ హోంలోకి రావద్దని శాసిం చాను సుధను రాకుండా, సుధను చూసి ఆమె వెళ్ళిపోయాక ‘అబ్ దిల్ హీ టూట్ గయా హమ్ జీకే క్యా కరేంగే” అని రాజీవ్ పాడుకోకుండా ఆపగలిగాను కాని రాజీవ్ ప్రతి క్షణం ఆహ్వానించె మృత్యువును ఆపలేక

“సుధ నన్ను ప్రేమిస్తోంది డాక్టర్! నేను బ్రతికుంటె సుధ సుఖపడదు” అని అనే రాజీవ్‌కు, నిజం చెప్పాను సుధ నోటిద్వారా చెప్పించాను

“సుధ నిన్ను ప్రేమించింది ఒక నాడు కాని ఈనాడు సుధ నిన్ను ప్రేమించడంలేదు నీ ఉనికి ఆమెకు బాధాకరం” అని చెప్పిన నా మాటలకు

“అయితే నన్నెవ్వరూ ప్రేమించడం లేదు నేను ఒంటరిని ఎందుకు బ్రతికాలి అంతా మోసం దగా”అంటూ పసిపిల్లాడిలా ఏడుస్తూ ‘ఈ వంచన ప్రపంచంలో నేనుండలేను డాక్టర్!” అంటున్న రాజీవ్ చావునే కోరుకున్నాడు

రోగి చావును కోరుకుంటూ వుంటె, ప్రతిక్షణం మృత్యువు నన్వేషిస్తూ వుంటె, మందుకంటె ఎక్కువ ఆ భావనే ఎక్కువ మనిషి మనసుమీద పనిచేసి, డాక్టర్ ప్రయత్నాన్ని ఓడిస్తుంది రాజీవ్ ఆఖరు క్షణాల్లో మళ్ళీ అదే పాట “అబ్ దిల్ హీ టూట్ గయా హమ్ జీకే క్యా కరేంగే?

★